



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 28, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-


## యు.యు.లలిత్ అనే నేను

**సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం**

**ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**



న్యూఢిల్లీ: భారత సుప్రీంకోర్టు 49వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం చేయించారు. రిజిస్టర్‌లో సంతకం చేసిన అనంతరం జస్టిస్ లలిత్‌కు రాష్ట్రపతి ముర్ము అభినందనలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారోత్సవంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రమాణం చేసిన తర్వాత జస్టిస్ లలిత్ తన తండ్రి, బాంబే హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఉమేశ్ రంగనాథ్ లలిత్(90)తోపాటు కుటుంబ పెద్దల పాదాలకు నమస్కరించి, ఆశీర్వాదం పొందారు. బార్ నుంచి నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన రెండో వ్యక్తి జస్టిస్ లలిత్. 1964లో జస్టిస్ ఎస్.ఎం.సిక్రీ బార్ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ లలిత్ పదవీ విరమణ అనంతరం నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ నియమితులయ్యే

(మిగతా 2వ పేజీలో)



## రైతులంతా సంఘటితం కావాలి

**ప్రజల కోసం పనిచేసే వాళ్లను.. దేశ పాలకులే ఇబ్బందులకు గురిచేస్తున్నారు**

**జాతీయ రైతు సంఘాల నాయకులతో సమావేశంలో సీఎం కేసీఆర్**

**ఈ పరిస్థితుల నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని వ్యాఖ్య**

**ప్రజల సంక్షేమం కోరుకునే శక్తులు ఆ దిశగా కలిసి పోరాడాలని పిలుపు**

**రాష్ట్రంలో రైతు సంక్షేమ పథకాలపై నాయకుల హర్షం**


2లో

### కళ్లున్నా చూడలేని వారికి అభివృద్ధి కన్పించదు: హరీశ్‌రావు




హైదరాబాద్: వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం విషయంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపై మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ వేదికగా శనివారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హనుమకొండలో జరిగిన బహిరంగ సభలో నడ్డా చేసిన వ్యాఖ్యలను హరీశ్ ఖండించారు. 'చారిత్రక వరంగల్ నగరాన్ని హెల్త్ సిటీగా మార్చాలని సీఎం కేసీఆర్ సంకల్పించారు. 24 అంతస్తుల్లో 2,000 పడకలతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.1,100 కోట్లు మంజూరు చేసింది. వెనువెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి, శరవేగంగా పనులు ప్రారంభించింది.

### 14 రోజుల్లో ఆజాద్ కొత్త పార్టీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ మాజీ నాయకుడు గులాం నబీ ఆజాద్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అన్ని సభ్యత్వాలకు రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించిన కొద్దిగంటల్లోనే కొత్తపార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆజాద్ 14 రోజుల్లోనే కొత్త పార్టీ తొలి యునిట్‌ను జమ్ము కశ్మీర్ ఏర్పాటు చేయుబోతున్నారని ఆయన సన్నిహితుడు ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి జీఎం సరూరి తెలిపారు. సైద్ధాంతికంగా లౌకికవాది అయిన ఆజాద్ ఆదేశానుసారం పనిచేసే ప్రశ్నే లేదని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ మాజీ నాయకుడు, జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి అయిన ఆజాద్ కాంగ్రెస్ పార్టీని వీడటంతో వందలాది మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ రాజ్ సంస్థల సభ్యులు, ప్రముఖులు కూడా తమ రాజనామాను సమర్పిచినట్లు పేర్కొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలు బాగుపడటం బీజేపీకి ఇష్టం లేదు..



న్యూఢిల్లీ: బీజేపీ నిరక్షరాస్యుల పార్టీ అని మండిపడ్డారు ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు కొన్ని ప్రైవేటు స్కూళ్ల కంటే చాలా మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. బీజేపీ దేశంలో నిరక్షరాస్యతనే కోరుకుంటోందని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు. తనపై తప్పుడు అభియోగాలు మోపిన ఎక్సైజ్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని తెలిశాక ప్రభుత్వ పాఠశాల వ్యవహారాన్ని బీజేపీ తెరపైకి తెస్తోందని మండిపడ్డారు.

## కేసీఆర్‌కూ నిజాం గతే



**అప్పట్లో నిజాం జనసభలు వద్దన్నాడు.. ఇప్పుడు కేసీఆర్ సభలు పెట్టొద్దంటున్నారు**

**కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారింది**

**ప్రజాస్వామ్యాన్ని బందీ చేశారు**

**వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు చుక్కలు చూపిస్తామని వ్యాఖ్య**

**అరెస్టులు, దాడులతో పాదయాత్రను ఆపలేరు: బండి సంజయ్**

**సెప్టెంబర్ 12 నుంచి 4వ విడత యాత్ర**

వరంగల్: "సీఎం కేసీఆర్ నయా నిజాంలా వ్యవహరిస్తున్నారు. అప్పట్లో నిజాం జనసభలు పెట్టుకోవద్దని ఫర్మానా జారీ చేశాడు. అదే ఆయనకు చివరి ఫర్మానా అయింది. ఇప్పుడు సీఎం కేసీఆర్ కూడా సభలు పెట్టుకోవద్దంటూ ఫర్మానాలు జారీ చేస్తున్నారు. ఈయనకు కూడా ఇదే చివరి ఫర్మానా అవుతుంది. నాటి నిజాం తరహాలోనే ప్రజలు కేసీఆర్‌ను గద్దె దింపి ఇంట్లో కూర్చోబెట్టడం ఖాయం. కేసీఆర్ నిరంకుశ పాలనకు ఇదే ముగింపు" అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్ర మూడో విడత ముగింపు సందర్భంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా మాట్లాడారు. "ఓరుగల్లు ప్రజలకు నమస్కారం.. ఈ గడ్డపై అడుగుపెట్టడం నా అదృష్టంగా భావిస్తున్నా.. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నా.." అంటూ తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన నడ్డా.. ఆ తర్వాత హిందీలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్, ఆయన కుటుంబం, పాలనతీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు



2లో

### కొట్టుకు చావండని ఏ దేవుడు చెప్పాడు?

**ఏ దేవుడు గొప్పో తేల్చుకునే పోటీలో తెలంగాణ ప్రజలు ఉండరు**

**ఏం తినాలో, ఏం ధరించాలో నిర్దేశించే ప్రభుత్వం కేంద్రంలో ఉంది**

**ప్రతి ఒక్కరికీ సర్కారు ఉద్యోగం ఏ సర్కారుకు సాధ్యం కాదు: కేటీఆర్**

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ**


విలేకరులుగా పని చేయాలని అనుకుంటున్నారా?

ఎందుకు ఆలస్యం... మీకు వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక అవకాశం కల్పిస్తుంది.
మీ ప్రాంత సమస్యల పై అవగాహన ఉండి, ఆ సమస్యను చక్కటి వార్త రూపంలో మల్చగలితే చాలు...మీరే వార్త మిర్రర్ విలేకరులు

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్
నెట్ వర్క్ ఇంచార్జ్
9949222450

# కేసీఆర్‌కూ నిజాం గతే

గుప్పించారు. సభలో నడ్డా ప్రసంగం ఆయన మాటల్లోనే.. "తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని బందీ చేసి.. ప్రజావ్యతిరేక పాలన సాగిస్తున్నారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రశ్నించే హక్కును కోల్పోయారు. టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అంధకారంలో మునిగింది. లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. కేసీఆర్ అవినీతి ఢిల్లీ వరకు పాకింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎంలా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట కేసీఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుంది. రూ.40 వేలకోట్ల అంచనాతో కాళేశ్వరం ప్రాజెక్టును మొదలుపెట్టిన కేసీఆర్ సర్కారు.. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి రూ.లక్షా 40వేల కోట్లు ఖర్చు చేసింది. ఇంతలా ఎందుకు పెరిగింది?

### కేంద్ర నిధులు మళ్లిస్తూ.. ఆరోపణలు

తెలంగాణలో వరదలు వచ్చినప్పుడు కేంద్రం నిధులు మంజూరు చేసినా.. కేసీఆర్ వాటిని ఖర్చు చేయలేదు. పైగా కేంద్రం ఇచ్చే నిధులను దారి మళ్లిస్తున్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో.. తన బొమ్మ పెట్టుకుని, తన పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. తెలంగాణ ఏర్పాటు చేయాలని కాకినాడలో మొదట తీర్మానం చేసిందే బీజేపీ అన్న విషయం మరిచిపోవద్దు.

### వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..

సీఎం కేసీఆర్ మజ్లిస్‌కు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 'తెలంగాణ విమోచన దినోత్సవం'ను అధికారికంగా జరుపుతాం. దుబ్బాక, హుజూరాబాద్‌లలో చుక్కలు చూసిన కేసీఆర్‌కు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణవ్యాప్తంగా చుక్కలు చూపిస్తాం. అవినీతి, తానాషాహి పాలనను బొందపెడతాం. తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే" అని జేపీ నడ్డా పేర్కొన్నారు. కాగా.. ఈ సభలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయాధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్, తరుణ్ చుగ్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, డీకే అరుణ, మురళీధర్‌రావు, ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, ఏపీ జితేందర్‌రెడ్డి, విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

### లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు మత చిచ్చు: బండి సంజయ్

తాము ప్రజల సమస్యలు తెలుసుకొని భరోసా ఇచ్చేందుకు పాదయాత్ర చేస్తుంటే.. సీఎం కేసీఆర్ తమ కార్యకర్తలపైనే దాడులు చేయించి, పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు ప్రమేయం ఉందన్న ఆరోపణలను పక్కదారి పట్టించేందుకు మత చిచ్చు పెట్టి.. ఆ నెపాన్ని బీజేపీపైకి నెడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే రాష్ట్రంలో అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ చేశారు. హనుమకొండ సభలో ఆయన మాట్లాడారు. "సీఎం కేసీఆర్.. నన్ను జైలుకు పంపారు. వెళ్లిన.. కరీంనగర్‌కు పోయి కేసీఆర్ కోసం ఆ జైలులో రూము రెడీ చేశాను. సిద్దిపేటలో, నల్లగొండ, ఆదిలాబాద్ (భైంసా బాధితులు)లో పార్టీ కార్యకర్తలను జైళ్లకు పంపిన కేసీఆర్ కోసం ఆ జైళ్లలో కూడా రూములను రెడీ చేశాను. ఇప్పుడు చర్లపల్లి జైలులో కూడా రూమ్ రెడీ అవుతోంది.." అని వ్యాఖ్యానించారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు.. వందల మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణను పాలిస్తూ.. కేసీఆర్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. అరెస్టులు, దాడులతో తన పాదయాత్రను ఆపలేరని, సెప్టెంబర్ 12 నుంచి నాలుగో విడత ప్రజాసంగ్రామ యాత్ర



చేపడతానని బండి సంజయ్ ప్రకటించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామని.. ప్రతి చేతికి పని-ప్రతి చేనుకు నీరు అందిస్తామని పేర్కొన్నారు.

### కేంద్రంపై విష ప్రచారం: జి.కిషన్‌రెడ్డి

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎప్పటికప్పుడు నిధులు ఇస్తున్నా.. టీఆర్ఎస్ ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్%--% వరంగల్ రోడ్డుకు రూ.2,295 కోట్లు, వరంగల్ బైపాస్ రోడ్డు కోసం రూ.550 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్, జగిత్యాల రోడ్డుకు రూ.2,174 కోట్లు ఖర్చు పెట్టబోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ నుంచి వరంగల్ నాలుగు లేన్ల రోడ్డుకు రూ.4,321 కోట్లు, వరంగల్ నుంచి మంచిర్యాల రోడ్డుకు రూ.4,137 కోట్లు, వరంగల్ నుంచి ఖమ్మం నాలుగు లేన్ల రోడ్డుకు రూ.3,364 కోట్లు.. ఇలా అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు కేటాయించిందని తెలిపారు.

### ఉద్యమకారుడిని కలిసిన నడ్డా

బహిరంగ సభ కోసం హనుమకొండకు వచ్చిన నడ్డా.. ఇక్కడి బాలసముద్రం ప్రాంతంలో తెలంగాణ ఉద్యమకారుడు, రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ నివాసానికి వెళ్లారు. తేనీటి విందు స్వీకరించి కాసేపు వెంకట నారాయణతో మాట్లాడారు. తర్వాత ఇతర నేతలతో కలిసి భద్రకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని.. బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు.

### కాషాయదళంలో జోష్!

ప్రభుత్వ ఆంక్షలు, అనుమతుల వివాదాల మధ్య అసలు జరుగుతుందా లేదా అన్న సందిగ్ధం మధ్య హనుమకొండలో జేపీ నడ్డా సభ విజయవంతమైందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. జనం నుంచి మంచి స్పందన కనిపించడంతో పార్టీ నేతలతోపాటు కార్యకర్తల్లో జోష్ కనిపించిందని అంటున్నాయి. ఇన్ని ఇబ్బందులు, గందరగోళం మధ్య సభ విజయవంతం కావడం.. రాష్ట్రంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు సూచిక అని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు.



# కొట్టుకు చావండని ఏ దేవుడు చెప్పాడు?

ఆర్థిక వ్యవ స్థ పరిణామాలు ఒకేలా ఉండేవని, కానీ.. నేడు చైనా ఆర్థిక వ్యవస్థ 16 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటే మనం మాత్రం కులమతాల గొడవలతో కొ ట్టుకుంటూ 3.1 ట్రిలియన్ డాలర్ల వద్దే ఆగిపోయామని అన్నారు. మనం ఎంత గొప్పగా చెప్పుకొన్నా భారత్ ఇంకా పేద దేశమేనన్నారు. తెలంగాణ మాత్రం ఇందుకు భిన్నంగా పనిచేస్తోందని, 8 ఏళ్లలోనే అద్భుతాలు సృష్టిస్తోందని తెలిపారు.

### ఐఏఎసలకు పాఠాలు చెబుతున్న సిరిసిల్ల

జలసంరక్షణలో దేశానికే ఓ నమూనాగా తెలంగాణ మారిందని కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల జిల్లా ఐఏఎసలకే జలసంరక్షణ పాఠాలు చెప్పే స్థాయికి ఎదిగిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నారు. త్రిగోర్జెస్ డ్యాంను చైనా కడితే వహ్వా అన్నారని, కాళేశ్వరం ప్రాజెక్టును సీఎం కేసీఆర్ కట్టిస్తే మాత్రం కొందరు రంధ్రాన్వేషణ చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు ప్రభుత్వరంగంలో 2లక్షల 20 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని, పెట్టుబడులను ఆకర్షించి పైవేటు రంగంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చె ప్పారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న లక్షలాది పోస్టులను భర్తీ చేయకుండా బీజేపీ నేతలు తమను విమర్శించడం అవివేకమన్నారు. ధనవంతులు నేడు ప్రశాంతంగా బతకుతున్నారంటే.. అందుకు పేదలు సామాజిక, ఆర్థిక భద్రతతో బతకడమే కారణమని మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికత, రాజనీతిజ్ఞతతో సంపదను పెంచి పేదలకు పంచుతున్నారని తెలిపారు.కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం.. పేదలకు మాత్రం పెన్షన్లు కూడా ఇవ్వొద్దంటోందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఒక కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించాలని సీఎం కేసీఆర్ చెప్పారని తెలిపారు. అన్ని కోచింగ్ సెంటర్లకు స్టడీ మెటిరీయల్ అందించనున్నామని, అన్ని గ్రంధాలయాలకు కూడా మెటీరియల్ ఇచ్చేలా చర్యలు తీ సుకుంటామని ప్రకటించారు. తెలంగాణ ప్రభు త్వం అనేక నోటిఫికేషన్లు విడుదల చేసిన నేపథ్యం లో విద్యార్థులకు సహాయకారిగా నిలిచేందుకు నా లుగు పుస్తకాలను రూపొందించామని అంబేద్కర్ వర్సిటీ వీసీ సీతారామారావు తెలిపారు. బహిరంగ మార్కెట్లో రూ.5 వేలకు అమ్మాల్సిన ఈ మెటీరియల్‌ను కేవలం ప్రింటింగ్ ఖర్చుకు రూ.1100 కు మా త్రమే అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. కాగా, తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య చైర్మన్ కె.సుధీర్‌రెడ్డి తమ సంస్థ తరపున రూ. 11 లక్షల విలువైన పుస్తకాల కొనుగోలుకు చెక్కును వర్సిటీ రిజిస్ట్రార్‌కు అందించారు. ఎమ్మెల్సీ వాణీదేవి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, ఓ యూ వీసీ ప్రొఫెసర్ డి.రవీందర్, ఆర్‌జేయూకేటీ (బాసర) ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ పాల్గొన్నారు.

# యు.యు.లలిత్ అనే నేను

అవకాశముంది. దేశంలో ఇప్పటిదాకా 100 రోజుల్లోపే పదవిలో ఉన్న ఆరో ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ యు.యు.లలిత్ రికార్డుకెక్కనున్నారు. ఆయన ఈ ఏడాది నవంబర్ 8న పదవీ విరమణ చేస్తారు. అంటే కేవలం 74 రోజులపాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తారు. ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన జస్టిస్ కమల్ నారాయణ్ సింగ్ 18 రోజులు, జస్టిస్ రాజేంద్రబాబు 30 రోజులు, జస్టిస్ జె.సి.షా 36 రోజులు, జస్టిస్ జి.బి.పట్నాయక్ 41 రోజులు, జస్టిస్ ఎల్.ఎం.శర్మ 86 రోజులపాటు పదవిలో కొనసాగారు.

హైదరాబాద్:"చట్టసభల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సిన వాళ్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజల కోసం పనిచేసే వాళ్లను దేశ పాలకులే ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితి దేశంలో కొనసాగుతుండటం మనందరి దురదృష్టం.."ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల నుంచి దేశాన్ని బయటపడేసేందుకు ప్రజల సంక్షేమం కోరుకునే శక్తులు పోరాడాల్సి ఉందని చెప్పారు. ఈ సంఘర్షణ ప్రారంభ దశలో కలిసి వచ్చే శక్తులు కొంత అనుమానాలు, అపోహలకు గురవుతుంటాయని.. ఈ అడ్డంకులు దాటుకొంటూ ఐక్యత సాధించి లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# రైతులంతా సంఘటితం కావాలి

తెలంగాణలో వ్యవసాయ రంగ పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు వచ్చిన 26 రాష్ట్రాల రైతు సంఘాల నేతలతో సీఎం కేసీఆర్ శనివారం ప్రగతిభవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమపథకాలను రైతు నేతలు తెలుసుకున్నారు. తెలంగాణలో అమలవుతున్న వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతు సంక్షేమ విధానాలు దేశవ్యాప్తంగా అమలయ్యేలా చూసేందుకు జాతీయ రైతు ఐక్యవేదిక ఏర్పాటు కావాలని అభిప్రాయపడ్డారు. అనంతరం ఉత్తర, దక్షిణ, ఈశాన్య రాష్ట్రాల్లో రైతుల సమస్యలపై సీఎం కేసీఆర్ ఆరా తీయగా.. కేంద్ర రైతు వ్యతిరేక, అసంబద్ధ విధానాలతో నష్టం జరుగుతోందని రైతు నాయకులు వివరించారు. తెలంగాణలో మాదిరిగా తమకూ సహకారం దొరికితే కష్టాల నుంచి బయటపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై కలిపి ముందుకెళదామని సీఎం కేసీఆర్ వారికి సూచించారు.

### ఇంకా వ్యవసాయ సంక్షోభం ఎందుకు?

"దేశంలో సాగునీరుంది. కరెంటుంది. కష్టపడే రైతులున్నారు. అయినా వ్యవసాయ సంక్షోభం ఎందుకుంది? రైతుల ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయి? కేంద్ర పాలకుల నిర్లక్ష్యమే దీనికి కారణం. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాక కూడా కేంద్రంలో పాలనా వ్యవస్థ ఇంకా గాడిన పడకుండా, ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేరకుండా పోవడానికి గల కారణాలను మనం అన్వేషించాలి. అనేక వర్గాలు తమ ఆకాంక్షలను, హక్కులను నెరవేర్చుకునేందుకు ఇంకా పోరాటాలకు సిద్ధపడుతుండటం ఎందుకో ఆలోచించాలి. దేశంలో రైతు సమస్యలకు ఇంకా ఎందుకు పరిష్కారం దొరకడం లేదో, ఈ దేశ పాలకులు ఎందుకు వైఫల్యం చెందుతున్నారో చర్చించుకోవాలి. దేశంలో అవసరానికి మించి నీళ్లు ఉన్నా ప్రజలు సాగునీటికి, తాగునీటికి ఇంకా ఎందుకు ఎదురు చూడాల్సి వస్తోంది? దేశంలో నాలుగు లక్షల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యమున్నా 2 లక్షల మెగావాట్ల విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేకపోతున్నాం. మేం తెలంగాణలో రైతులందరికీ ఉచిత విద్యుత్ ఇస్తూ, సాగునీటిని అందిస్తున్నపుడు.. ఇదే పనిని కేంద్రం దేశవ్యాప్తంగా ఎందుకు అమలు చేయదు? తెలంగాణలో ఉన్నట్టు దేశంలో ఎక్కడైనా కిసాన్ మంచ్‌లు ఉన్నాయా?"అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. దేశ వనరులను సరిగా వినియోగించుకుంటూ.. రైతు వ్యవసాయ సంక్షేమ దిశగా సాగే సుపరిపాలన కోసం దేశంలోని రైతాంగమంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. నిన్నటితరం రైతు సంఘాల నేతలు చరణ్ సింగ్, దేవీలాల్, జయప్రకాశ్ నారాయణ్, శరద్ పవార్ తదితరులతో కలిసి పనిచేసిన 80 ఏళ్ల వయసు పైబడిన పలువురు రైతు నేతలు కేసీఆర్‌తో సమావేశంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. దేశానికి సీఎం కేసీఆర్‌లాంటి నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, సాగునీరు తదితర రంగాల్లో తెలంగాణ ప్రగతిపై ప్రదర్శించిన డాక్యుమెంటరీ చూసి మెచ్చుకున్నారు. తమ రాష్ట్రాల్లోనూ ఇలాంటి రైతు సంక్షేమ పథకాలు ఉంటే.. తాము కూడా ఎంతో అభివృద్ధి చెందేవారమని పేర్కొన్నారు. తెలంగాణ సహా ఢిల్లీ, ఒడిశా, గుజరాత్, కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, హరియాణా, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, జార?ండ్, రాజస్థాన్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, అసోం, మిజోరం, మేఘాలయ, మణిపూర్, నాగాలాండ్, పాండిచ్చేరి, దాద్రానగర్ హవేలి తదితర రాష్ట్రాల రైతు సంఘాల నేతలు 100 మంది వరకు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆదివారం కూడా రైతుల సమావేశం కొనసాగనుంది.



## రాజాపూర్ మండల ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమం

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల్ ABVP శాఖ ఆధ్వర్యంలో జాతీయ శాఖ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఒక కోటి వృక్షాలను నాటాలనే సంకల్పంతో స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్) (SFD ) ఆధ్వర్యంలో ( వృక్షమిత్రాభియాన్ ) కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ,తెలంగాణ రాష్ట్ర %బాఖీణ% ఇంచార్జ్ స్వామి,పాలమూరు జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్ రావడం జరిగింది మండల్ కేంద్రంలో KGVB హాస్టల్ ప్రాంగణంలో వృక్షమిత్ర అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర SFD ఇంచార్జ్ స్వామి మాట్లాడుతు ప్రతి ఒక్క సంవత్సరములో "10 వృక్షాలను నాటి వాటిని పోషించాలని ఇలాంటి కాన్సెప్ట్ ABVP ఇవ్వడం అభినందనీయమని దీనిని ఉద్యమస్ఫూర్తితో మరింత ముందుకు తీసుకుపోవాలని సూచించారు. పర్యావరణంలో విపరీతంగా మార్పులు జరుగుతున్నాయని వాటిని సమతుల్య పరచాలంటే కచ్చితంగా పర్యావరణాన్ని కాపాడాలని అందుకొరకు ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షించాలని ఈ సందర్భంగా ఆయన సూచించాడు. ఈ కార్యక్రమంలో KGVB పాఠశాల ప్రధానాచార్యులు పావని , విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వృక్షం అమ్మ లాంటిదని వారు వివరించడం జరిగింది. వృక్షాలను రక్షిస్తే అవి మానవ మనుగడకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు విద్యార్థులకు తెలియడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు యువత ముందుకొచ్చి చేయాలని ఏబీవీపీ చేస్తున్నా ఈ కృషి అభినందనీయమైనదని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాధికారులు మరియు SFD రాష్ట్ర ఇంచార్జ్ స్వామి ,పాలమూరు జిల్లా కన్వీనర్ మనోజ్ కుమార్,జిల్లా నాయకులు హన్మగళ్ల బాల్ రాజ్,మండల్ కన్వీనర్ ప్రశాంత్, లక్ష్మి నారాయణ, రాఘవేందర్,పవన్, తరుణ్,ప్రశాంత్, శ్రీకాంత్, అక్షయ్,సాయికుమార్, శశికిరన్, భాను,యాదగిరి,మణికంఠ,రఘు, శ్రీరామ్ ,కార్యకర్తలు తదితర పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ కవితకు మంత్రి సబితమ్మ, ఎమ్మెల్యేలు సంఘీభావం

రంగారెడ్డి, వార్త మిర్రర్ : ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బీజేపీ నాయకుల దాడి పట్ల విచారం వ్యక్తం చేస్తూ రంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లి కవిత ను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో వెళ్లి పరామర్శించారు. ప్రజాస్వామ్యం లో దాడులు సమంజసం కాదని,ఒక మహిళ నేత ఇంటిపై ఈ విధమైన చర్యకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి తో పాటు ప్రభుత్వ విప్ గాంధీ ,జిల్లా పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారు,జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి ,ఎమ్మెల్యేలు యాదయ్య ,ప్రకాష్ గౌడ్ ,రోహిత్ రెడ్డి ,అంజయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఒంటరి మహిళ చెన్నగోని కవిత కూతురు తులసి బాత్క జంగయ్య కూతురు శ్రీలత వివాహాలకు మాజీ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు కుటుంబాలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పురపాలక అధ్యక్షుడు ఊడుగు వెంకటేష్ గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉబ్బు వెంకటయ్య,మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,కామిశెట్టి భాస్కర్ గుప్త, చింతల సాయిలు,రావుల సామి,జోర్రీగల రామకృష్ణ, పబ్బు శ్రీకాంత్,అమృతం వెంకటేష్,మలిగే మల్లేష్,మలిగే శ్రీశైలం,ఆకేపల్లి శివ,మొగుదాల వెంకటేష్, నవీన్, చెరుకు కృష్ణ,దుబ్బాటి ఉదయ్, వర్కాల శివ,వర్కాల సాయి, సుర్వి అజయ్,యానాల నరేందర్ రెడ్డి,బబ్లు,సుర్వి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామ ప్రజల పాలిట శాపం గా మారిన కరోన

### బస్సు సౌకర్యం పునరుద్ధించాలని సూర్యాపేట డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించిన యువత

హుజూర్ నగర్ ఆగస్టు 27 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ను శనివారం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన రమేష్ పగిడి పవన్ కుమార్ పెండెం సైదులు గుండు సైదులు మాధ వీరబాబు నాని సంపత్ శ్రీను మహేష్ లు కలిసి సర్వారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ గరిడేపల్లి మండలం లోని సర్వారం లక్ష్మీ పురం కొత్తపొడు అభిరెడ్డి గూడెం గ్రామాల విద్యార్థులకు బస్ సౌకర్యం లేక గరిడేపల్లి మండల కేంద్రానికి కాలినడక న వెళ్లి పాఠశాలలకు సెలవులు చేరే పరిస్థితి ఏర్పడిందని ప్రాణాలు అరచేతులో పట్టుకొని ప్రేవేట్ వాహనాల ఎక్కుతున్నారని గతంలో మా గ్రామాల నుండి సర్వారం టు హుజూర్ నగర్ మీదుగా సూర్యాపేట బస్ ఉండేదని కరోన పుణ్యమా అని గ్రామాలకు బస్సు సౌకర్యం రద్దు చేశారని కరోనా మా గ్రామ ప్రజల పాలిట శాపమైందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందికి గురువుతున్నారు గ్రామాలలోని ప్రజల కు అవసరం ఉండే తహశీల్దార్, ఎంపీడీవో పోలీస్ స్టేషన్ అగ్రికల్చర్ ఆఫీస్ మరియు ప్రాథమిక హాస్పటల్ బ్యాంక్ లకు అవసరాలకి వెళ్లాలంటే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తాళ్లసింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుర్వి నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొనకొండ కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొంగు ప్రవీణ్ కుమార్ గౌడ్, కొండాపురం గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుక్క లింగస్వామి, ప్రచార కార్యదర్శిగా మట్టపల్లి శ్రీశైలం,కోశాధికారిగా దొనకొండ పరమేష్,సహాయ కార్యదర్శిగా దొనకొండ పాండు,సుక్క నరసింహ, కార్యవర్గ సభ్యులుగా సుక్క విజయ్, బొంగు కిష్టయ్య, సరుపల్లి కుమార్,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సుర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్ల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, దొనకొండ నరసింహ, కొసనం రాకేష్ రెడ్డి, నరసింహ, జంపాల కృష్ణ,పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ని వీడి. "క"షాయం"లోకి పోయిన రాజ్ గోపాల్ రెడ్డి కి బుద్ధి చెప్పాలి..

**-మునుగోడు ఉపఎన్నికలో ఎగరేది కాంగ్రెస్ జెండాయే..**
**-ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: కాంగ్రెస్ ని వీడి. క"షాయం"లోకి పోయిన రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రజలే బుద్ధి చెప్పాలని.మునుగోడు ఉపఎన్నికలో ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని, కేవలం కాంట్రాక్టుల కొరకే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ మారిందని భూపాలపల్లి నియోజకవర్గం.మునుగోడు ఉపఎన్నిక నారాయణపురం మండల ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జై హింద్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మండిపడ్డారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి కాంగ్రెస్ హడ్ హక్ కమిటీ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయగా,మునుగోడు ప్రజలు ఎంతో చైతన్య వంతులని, బీజేపీ పార్టీ,టీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలకు రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి, ఇలా బయటకు వెళ్ళడం అంటే, కన్నతల్లి పాలు తాగి ఆ తల్లి రొమ్ము గుద్దినట్లే అని అన్నారు.ఇక కోమటిరెడ్డి ఓటమి ఖాయమని, ఇక ఆయన అసెంబ్లీలో అడుగు పెట్టటం అనేది జరుగదు అంటూ వ్యాఖ్యానించారు. కొంత మంది నాయకులు స్వార్థంతో పార్టీ మారినంత మాత్రాన పార్టీకి నష్టమేమీ లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి గ్రామ స్థాయి లీడర్లే బలం అని. మండలంలోని 31 గ్రామాల్లో కూడా 9 మందితో కూడిన ముఖ్య కార్యకర్తలతో హడ్ హక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి, గడ్డం మురళీధర్ రెడ్డి, యం.డి అక్బర్,మందుగుల బాలకృష్ణ, రాచకొండ రమేష్ బాబు, ఏపూరి సతీష్,ఎస్. కె బడేసాబ్,రాసమల్ల యాదయ్య,చిలివేరు రమేష్,వంగూరి సత్తయ్య, గోపాల్,ఉప్పారగొని సంజీవ, వెంకటేష్,ఘనం అంజయ్య, గోపాల్,పిట్ట కృష్ణ,వీరమల్ల స్వామి పాల్గొన్నారు.



## మార్తమ్మ, మనోరమ్మ ల జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ జవహర్ నగర్ మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ యాప్రాల్ కేవర్ లైన్ కు చెందిన వెంకటాపురం ప్రవీణ్ జాన్ సతీమణి మార్తమ్మ 30వ జన్మదిన వేడుకలను శనివారం అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఇదే రోజు వెంకటాపురం ప్రవీణ్ జాన్ వదిన మనోహరమ్మ జన్మదినం కూడా కావడంతో అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్ణాటక హుబ్లి బాపూజీ ఫుట్బాల్ యూత్ (ఎఫ్ సి) అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా స్థానికులు పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. వేడుకలకు హాజరై తమ కుటుంబ సభ్యుల సంతోషాల్లో బాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి వెంకటాపురం ప్రవీణ్ జాన్ కృజ్ఞతలు తెలియజేశారు.



## గణేశ్ మండపానికి కౌన్సిలర్ విరాళం

కోరుట్ల ఆగస్ట్ 27 వార్త మిర్రర్ గణేశ్ ఉత్సవాలకు పట్టణం ముస్తాబవుతోంది ఈ నేపథ్యంలో యువకులు గణేశ్ మండపాల నిర్వహణకు విరాళాలు సేకరిస్తున్నారు . కోరుట్ల పట్టణంలోని 22 వార్డ్ రాంనగర్ కు చెందిన బిజెపి కౌన్సిలర్ మాడవేని నరేష్ పట్టణ శివారులోని గల వలస కార్మికులు ఏర్పాటు చేస్తున్న గణేశ్ మండపానికి తన వంతుగా 2 వేల రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ వినాయక చవితి జరుపుకోవడం మన ఆనవాయితీ అని అన్నారు. ఉగాది తర్వాత ఏడాదిలో తొలి పండగ వినాయక చవితి అని , చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరు జరుపుకునే పండగ వినాయక చవితి యేనని అన్నారు.తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు దేశమంతటా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు




## భిక్షాటన తో నిరసన తెలిపిన విఆర్ఏ లు ..

**-మద్దతు తెలిపిన సి.ఐ.టి.యు.సి, సీపీఐ,బి.ఎస్పీ నాయకులు..**

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్: భిక్షాటన తో నిరసన తెలిపిన విఆర్ఏ లకు మద్దతు తెలిపిన సి.ఐ.టి.యు.సి, సీపీఐ బి.ఎస్పీ నాయకులు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో వీఆర్ఏలు గత 34 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న తరుణంలో ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం ద్వారా వీఆర్ఏలు మండల కార్యాలయంలో బిక్షటన చేసి నిరసన తెలియజేశారు.సాక్షాత్ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు రెండు సంవత్సరాలు గడిచిన కూడా అమలుకు నోచుకోకపోవడం ద్వారా విధి లేని పరిస్థితుల్లో వీఆర్ఏలు సమ్మె చేయడం జరిగింది. 34 రోజులు గడుస్తున్న ప్రభుత్వం వీఆర్ఏ నాయకుల తోటి ఎలాంటి చర్చలు జరుపుకపోవడం చాలా బాధాకరం ప్రభుత్వం అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ సంక్షేమ పథకాలు అయినా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయటంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వీఆర్ఏ కీలకంగా ఉంటారని . అలాంటి విఆర్ఎ పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం పట్టించుకోకపోవడం చాలా విడ్డూరకరం ప్రభుత్వం ఇప్పటికైనా వీఆర్ఏల పట్ల సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రంలో సమ్మె చేస్తున్నటువంటి 23,000 మంది వీఆర్ఏల యొక్క సమస్యల పరిష్కరించవలసిందిగా కోరుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి,సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు అంజయ్య, బిఎస్పి నాయకులు మరియు వీఆర్ఏ సంఘం నాయకులు జిల్లా కోకన్వీనర్ పొట్ట మైసయ్య, మండల అధ్యక్షురాలు రాచకొండ సంతోష,మండల గౌరవ అధ్యక్షులు మేకల వెంకటేష్,మండల ఉపాధ్యక్షురాలు మొగుదాల కవిత,మునీర్,జ్యోతి, శైలజ,శాంతి,సుజాత, లక్ష్మయ్య, దుర్గయ్య,బుచ్చయ్య,సాయి అండాలు, రాములు తదితరులు పాల్గొన్నారు



## కార్యకర్తలుగా మీకు మేము అండగా ఉంటాం.

**-కూనూర్ సంజయ్ దాస్ గౌడ్.**

చిట్యాల వార్త మిర్రర్: కార్యకర్తలంగా మీకు మేము అండగా ఉంటామని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హైదరాబాద్ బంజారాహిల్స్ లోని శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత కలిసి ఆయన మనో ధైర్యాన్ని ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కవిత ఇంటి మీద ఇటీవల బీజేపీ శ్రేణులు దాడి చేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కవిత ను తన ఇంట్లో పరమర్శించి దాడి ఘటన ను ఖండించి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ టీజీ లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఒకే ప్రభుత్వం ఉండాలన్న కుట్ర

మిర్యాలగూడ వార్తమిర్రర్ : విలేకరుల సమావేశంలో జూలకంటి... ప్రపంచాన్ని ఏలాలనుకున్న హిట్లర్ చివరికి ప్రజా వ్యతిరేకతను భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడని చివరికి ప్రధాని నరేంద్ర మోడీకి అదే గతి పడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒకే దేశం ఒకే మతం ఒకే ప్రభుత్వం ఉండాలని బిజెపి ప్రయత్నిస్తుందని అందులో భాగంగానే బిజెపిఏతారా రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలను కులదాన్ని తమ పార్టీ ప్రభుత్వం ఉండే విధంగా కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు. కర్ణాటక మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఝూర?ండ్ ఢిల్లీ రాష్ట్రాలలో ఈ కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాల నాయకులను డబ్బుతో కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని పడగొట్టి పదవుల పేరిట ఆశ చూపి తమ పార్టీ ప్రభుత్వం వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజాస్వామ్యవాదులు వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మాట వినకపోతే సిబిఐ, ఈడి, ఈసీ ప్రభుత్వ సంస్థల ద్వారా బెదిరింపులకు, వేధింపులకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఒక ముఖ్యమంత్రి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేసేందుకు గవర్నర్కు సిఫారస్ చేయడం దేశ చరిత్రలో మొదటిదని చెప్పారు. దేశం మొత్తాన్ని ఒక్కడే అమ్మాలని మోడీ చూస్తున్నాడని ఎమర్జెన్సీకి తలపించే విధంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మతోన్మాదం పేరిట ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందని అన్నారు. మతోన్మాదం వలన సమాజానికి ప్రమాదకరమని చెప్పారు. పేదలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యవాదులు బిజెపి ఆగడాలను ఖండించి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్ తదితరులు పాల్గొన్నారు.




## సమాచార మానవ హక్కుల న్యాయ వేదిక సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా

**గడ్డం నరసింహ**

యాదాద్రి వార్త మిర్రర్. ఉమ్మడి నల్గొండ జిల్లా సమాచార మానవ హక్కుల న్యాయవేదిక సంఘం అధ్యక్షునిగా గడ్డం నరసింహ ఎన్నిక చేయడం జరిగింది నన్ను ఎన్నిక చేసిన ఈ యొక్క ప్రభుత్వ అనుబంధ సంస్థ ను మరింత ముందుకు తీసుకెళ్తాను పేద మధ్య వెనుక బడిన తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికి సమ న్యాయం జరిగేలా పోరాడుతానని తెలియజేస్తున్నాను నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు గడ్డం నరసింహ. బిసి విద్యార్థి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సమాచార మానవ హక్కుల న్యాయవేదిక సంఘం అధ్యక్షులు



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**అనారోగ్యంతో బాధపడుతున్న రావుల శేఖర్ ని పరామర్శించిన**
**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్ వార్త మిర్రర్:లి చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో 6 వార్డు తంగడపల్లి గ్రామంలో ఇటివల మరణించిన బియ్య లింగస్వామి,కేతరాజు వెంకటేష్ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మునుగోడు నియోజకవర్గ బాద్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,అలాగే అనారోగ్యంతో బాధ పడుతున్న రావుల శేఖర్ పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.వారి కుటుంబాలకు ఎల్లవేళల తోడు ఉంటాను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దయాకరా చారి,రావుల ముత్యాలు,రావుల లింగస్వామి,కేతరాజు బాలకృష్ణ,అస్లాం,కొయ్యడ లింగస్వామి,కేతరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు

## 12 అయిన తెరుచుకోని ఎం.పి.డి.ఓ ఆఫీస్..

చిట్యాల. వార్త మిర్రర్బీ 12 అయిన తెరుచుకోకుండా ప్రభుత్వ ఆఫీస్ మండల మున్సిపల్ లో మండల అభివృద్ధి అధికారి కార్యాలయం (ఎం పి డి ఓ) 12 అయిన ఆఫీస్ తెరవకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఇలాంటి కార్యాలయకు సమయం అనేది తేలవకుండా విధులు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతూ. మండల అభివృద్ధికి తోడ్పడే అధికారులు నిర్లక్ష్యంతో ప్రజలు ఉదయం నుండి ఎదురు చూసి ఉండడం జరిగింది.ఈ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం

**పేద ప్రజల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం**
**ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం**
**ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**





జగిత్యాల జిల్లా ఆగస్ట్ 27 వార్త మిర్రర్ జగిత్యాల పట్టణ 35,41, 43, 44, 45 వార్డుల లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన 315 ఆసరా పెన్షన్లను జగిత్యాల పట్టణ గీతా భవన్ లో లబ్ధిదారులకు పెన్షన్ కార్డ్ లను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.అనంతరం వార్డు లకు చెందిన 7 గురు లబ్ధిదారులకు 1లక్ష 50వేల సీఎం సహాయ నిధి చెక్కులు,11 మంది ఆడబిడ్డలకు 11 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కమిషనర్ స్వరూప రాణి,జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్, కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్,బోడ్ల జగదీష్,జయ శ్రీ, పిర్దౌస్ తరున్నం,పిట్ట ధర్మరాజు,కుసరి అనిల్, అల్లే గంగ సాగర్,చాంద్ పాషా,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నాయకులు సమిండ్ల శ్రీనివాస్,బండారి నరేందర్, బోలుసని శ్రీనివాస్,కొలగాని సత్యం,ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, నాయకులు,అధికారులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## డిఫ్రెంట్ డ్రీమ్స్ వారు నిర్వహిస్తున్న మత్తు అనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ప్రారంభించిన చైర్పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 27 వార్త మిర్రర్ జగిత్యాల పట్టణం చైర్పర్సన్ మాట్లాడుతూ యూవత అంటే దేశానికి వెన్నుముక యూవత నే దేశాన్ని ముందు ఉంది నడిపించగలరు.కానీ దురదృష్టవశాత్తు కొంత మంది యూవత ఎక్కడ చుసిన కొంత డ్రగ్స్ కి మత్తు పదార్థాలకు బానిస ఐ వారి జీవితాన్ని నాశనం చేసుకొని పానంగ పెట్టిన పరిస్థితి కనిపిస్తున్నది.డిఫ్రెంట్ డ్రీమ్స్ వారు మంచి ఆలోచన తో తీస్తున్న మత్తు అనే షార్ట్ మూవీ యూవతని మత్తు అలవాటుకి దూరం చెయ్యటానికి వారు చేసే చిన్న ప్రయత్నం అని తెలిపినరు.ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్,డైరెక్ట్ ప్రదీప్,నిర్వాహకులు అసిఫ్ ప్రభాస్ మరియు తౌటు రాంచంద్రం,అబ్దుల్లా,ఆడెపు సత్యం,అజ్జు ,చేని అనిల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరలను గుర్తించాలి

మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు బొంత రాజు

వార్త మిర్రర్ నాంపల్లి : తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి ఆయిల మల్లు ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు ఎన్నిక నాంపల్లి మండలం లో పెద్దపురం గ్రామంలో నూతన గ్రామ కమిటీ నాంపల్లి మండల అధ్యక్షుడు పసుపుల శ్రీను ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది ఈ యొక్క కమిటీ కి మునుగోడు నియోజకవర్గం. అధ్యక్షులు బొంత రాజుగారు రావడం జరిగింది రాజుగారు ప్రసంగిస్తూ వడ్డెర సంఘంలో ఉచిత లేబర్ కార్డు ఇవ్వడం జరుగుతుంది మమ్మల్ని ఎస్టిలో కలపాలని సంక్షేమ పథకాలు మాకు ప్రభుత్వాలు కల్పించాలని కాంట్రాక్టు వడ్డెర్ల ఇప్పించాలని వడ్డెర్లకు గుర్తింపు లేదు వడ్డెర్ల ను ప్రభుత్వాలు గుర్తించాలి మాట్లాడడం జరిగింది గ్రామ అధ్యక్షుడిగా వేముల కృష్ణ ఉపాధ్యక్షుడిగా పందిరి ఉపేందర్ గ్రామ ప్రధాన కార్యదర్శి పసుపులా లక్ష్మయ్య గ్రామ సహాయ కార్యదర్శి వల్లప్ యాదగిరి గ్రామ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గయ్య గ్రామ సభ్యులు సుధాకర్ లక్ష్మయ్య రాములు రాములు వెంకన్న పాల్గొన్నారు

## నాంపల్లి మర్రిగూడ మండలం నాయకుల సమావేశం

**మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు బొంత రాజు**

వార్త మిర్రర్ నాంపల్లి తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చరిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి ఆయిల మల్లు ఆదేశాల మేరకు మండల నాయకులు సమావేశం చేయడం జరిగింది ఈ యొక్క సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండికోట శ్రీను మాట్లాడుతూ ఇప్పటికైనా ఓడర్లకు న్యాయం జరిపించాలని ఊరుర తిరుగుతూ గ్రామం కమిటీ వేయడం జరుగుతుంది ప్రతి ఊరు తిరుగుతూ ప్రతిమండలం తిరుగుతూ ప్రతి జిల్లా తిరుగుతూ తెలంగాణలోని మేము ఒడ్డర్ల ము ఓక్క టతి పైకి రావడానికి అందరం కలిసి ముందుకు రావడం జరుగుతుంది మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బొంత రాజు మునుగోడు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు వేముల లక్ష్మయ్య మర్రిగూడ మండల అధ్యక్షులు వరుకుప్పల ఈశ్వర్ నాంపల్లి మండల అధ్యక్షులు పసుపుల శ్రీను నాంపల్లి సహాయ కార్యదర్శి ఇరగదిండ్ల ఇద్దయ్య మర్రిగూడ మండల సీనియర్ నాయకులు వరికుప్పల విజయ్ తదితరులు రావడం జరిగింది



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500మంది విద్యార్థులు కు దుస్తువులు పంపిణీ

ఆమంగల్ (వార్త మిర్రర్ )ఆమంగల్ లో ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా ఆరో తరగతి ను%శీ%డి పదవ తరగతి వరకు 500 మంది విద్యార్థులు కు తలకొండపల్లి జేడీప్ టి సీ ఉప్పల వెంకటేష్ గారు దుస్తువులు ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల చదువు సమాజానికి వెలుగు రాబోయే రోజుల్లో విద్యార్థుల%శీ%దరు ఉన్నత స్థానంలో ఉండాలిని మీ తల్లీ దండ్రులు ఆశయాలు నెరవేర్చాలి అని అలాగే మీ చదువు నేర్పిన గురువు లుకు గొప్ప పేరు తీసుక రావాలి అని విద్యార్థులు ను కోరారు తలకొండపల్లి సర్పంచ్ ల సంగం అధ్యక్షులు గోపాల్ నాయక్ స్కూల్ ఉపాధ్యాయులు కోరడం వాళ్ళ పాఠశాల కు మైక్ ఇప్పిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమం లో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ గారు తలకొండపల్లి మండల సర్పంచ్ ల సంగం అధ్యక్షులు గోపాల్ నాయక్ గారు సింగల్ విండో డైరెక్టర్ దేవుల గారు సర్పంచ్ లక్ష్మణ్ గారు జగన్ కిషోర్ మాజీ ఎంపీటీసీ యాదయ్య చంద్రకుమార్ రుద్రాక్షల శ్రీను సైదులు చీప్ ను%శీ%తల సర్పంచ్ రగుపతి దాస్ తిరుపతయ్య గౌడ్ శేఖర్ మహేష్ సురేష్ యువ నాయకు లు వెంకటేష్ అన్న మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే& జెడ్పీ చైర్మన్

జగిత్యాల జిల్లా ఆగస్ట్ 27 వార్త మిర్రర్ ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఆసరా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా. శనివారం జగిత్యాల రూరల్ మండల పరిధిలోని కల్లెడ,తక్కల్లపెల్లి,సోమన్ పెల్లి, సంఘంపల్లి,హబ్సీపూర్ ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆసరా పెన్షన్లు,సీఎం సహయనిధి మరియు కళ్యాణ లక్షి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మరియు జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ప్రతి వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని వారు అన్నారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో అదనంగా మరో 10 లక్షల మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ స్వర్ణ యుగం నడుస్తోందని అన్నారు.జగిత్యాల రూరల్ మండలంలో ఇప్పటివరకు పెన్షన్లు ఉండగా, నూతనంగా మరో పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ఏ ఎంసి చైర్మన్ నక్క రాధ రవీందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ సందీప్ రావు,సర్పంచ్లు చెరుకు జాన్,మహేశ్వర్ రావు,జైపాల్ రెడ్డి,సింగం అరుణ,అంకతి మల్లవ్వ మల్లయ్య, రాజేశ్వర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,ఎంపీటీసీలు సురేందర్ రెడ్డి,పరుశురాం గౌడ్,రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, జగిత్యాల పట్టణ కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి,ఎంపిడిఓ రాజేశ్వరి, ఎంపీవో రవి బాబు,మరియు ప్రజా ప్రతినిధులు,ఆధికారులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాలనీల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

**ఆర్ సి ఐ, సుల్తాన్ పూర్ రోడ్డు పునరుద్ధరణకు అధికారులకు ఆదేశాలు**
**మంత్రి సబితమ్మ కలిసిన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి**



బాలాపూర్, వార్త మిర్రర్ బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన సుల్తాన్ పూర్ టౌన్ షిప్, సాయి కృష్ణ నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్రా జగన్ రెడ్డి నేతృత్వంలో కలసి వినతి పత్రం అందజేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ వార్డులోని పలు కాలనీలోనీ సమస్యలను పరిష్కరించాలని ఆమెను కోరారు. ఆర్ సి ఐ రోడ్ నుండి సుల్తాన్ పూర్ వెళ్లే రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే , మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పునరుద్దరన కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని బొర్రా జగన్ రెడ్డి తెలిపారు. అలాగే కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్రాజగన్ రెడ్డి , బొర్రా మాధవరెడ్డి రెండు కాలనీల ప్రెసిడెంట్లు కమిటీ సభ్యులు కాలనీ వాసులు ఉన్నారు.



## తెలంగాణ ప్రభుత్వ సంస్థ టీఎస్ ఎం డి సీ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. సుర్వి రాజు గౌడ్. లారీ యాజమాన్యాల సంఘం అధ్యక్షులు.

ఆటోనగర్ వార్త మిర్రర్ ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆటోనగర్లో యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ములుగు జిల్లాలలో తెలంగాణ ప్రభుత్వ సంస్థ టి ఎస్ ఎం బి సి అధికారికంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీల్లో లోడింగ్ ?1500/- మరియు ఎక్స్ట్రా బకెట్ కు ?2500/- రూపాయల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఇబ్బడి ముబ్బడిగా లారీ యజమానుల దగ్గర డబ్బులు వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.దీనిపై టి ఎస్ ఎం డి సి ఎండి గారు వెంటనే స్పందించి,అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని నష్టాల్లో కూరుకుపోతున్న ఇసుక లారీ యజమానులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం ఆధ్వర్యంలో టీఎస్ ఎం డీసీ రాష్ట్ర కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు లగ్గోని అంజయ్య గౌడ్,కొండె శ్రీశైలం కురుమ, ఉపాధ్యక్షులు దేవనబోయిన మహేష్ యాదవ్,కొసనం శేఖర్ రెడ్డి,ఆవుల వెంకటేష్, ఆవుల శ్రీశైలం, నార్సింగ్ నరేష్,బాతరాజు రమేష్ మరియు లారీ యజమానులు పాల్గొన్నారు




## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల ఆగస్ట్ 27 వార్త మిర్రర్ కోరుట్ల కోటినవదుర్గ లయన్స్ క్లబ్ మరియు మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో శనివారం కోరుట్ల పట్టణము లోని సినారే కళ భవన్ లో ఉచిత వైద్య శిబిరం కు అనూహ్య స్పందన లభించింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 400 మందికి బీపీ ,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని కొట్టినవదుర్గ అధ్యక్షురాలు ఆడెపు కమల తెలిపారు.ఇట్టి వైద్య శిబిరం లో కార్యదర్శి కనపర్తి రమ, కోశాధికారి వనపర్తి రమ్య ,జెడ్ సి చాప వందన ,డీసి గుంటుక కవిత, ఏలిమేలి ఉషాకిరణ్,గుంటుక ప్రకాష్ ,ఆడెపు మధు,కనపర్తి రమేష్ ,వనపర్తి చంద్రం, మరియు మెడికవర్ ఆసుపత్రి డాక్టర్లు నిఖిల్,రాజశేఖర్, కిరణ్ ,ముజ్జు, బేగ్ ,ముక్రం, రజినీకాంత్,తజ్జు ,యసీన్, అలీ , బాణాల శ్రీధర్ ,అల్లం రాజేష్ ,మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**అనారోగ్యంతో బాధపడుతున్న రావుల శేఖర్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్,వార్త మిర్రర్ : చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో 6 వార్డు తంగడపల్లి గ్రామంలో ఇటివల మరణించిన బియా లింగస్వమి, కేతరాజు వెంకటేష్ వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, అలాగే అనారోగ్యంతో బాధ పడుతున్న రావుల శేఖర్ పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారి కుటుంబాలకు ఎల్లవేళల తోడు ఉంటాను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దయాకర చారి, రావుల ముత్యాలు,రావుల లింగస్వామి, కేతరాజు బాలకృష్ణ, అస్లాం, కొయ్యడ లింగస్వామి, కేతరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు



## లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల

కోరుట్ల ఆగస్ట్ 27 వార్త మిర్రర్ లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్వర్యంలో లియో క్లబ్ దిస్టిక్ 320%+% ఛార్టర్డ్ అధ్యక్షులు నీలి మణిదీపక్ జన్మదినం సందర్భంగా క్లబ్ అధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలికల హై స్కూల్, ఐలపూర్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యడ్లు, పుస్తకాలు,పెన్నులు పంపిణీ చెయ్యడం జరిగింది. మరియు అర్బన్ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో పలకలు పెన్సిల్ లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లయన్స్ క్లబ్ నాయకులు గుంటూక చంద్ర ప్రకాష్,ఎలిమిల్ల ఉషాకిరణ్, మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని కొనియాడారు జన్మదినం సందర్భంగా విందులు విలాసాలు చేసుకోకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం చాలా అరుదు అని ఇలాంటి కార్యక్రమాలు మరేన్నో చేయాలని కోరుతున్నామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా మణిరాజ్,ఎండి ఆమేర్,గుంటుక రవిరాజ్,చాడా శివ,విజయ్, సాయి,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో జరగనున్నది ధర్మ యుద్ధమే

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



మునుగోడు. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో స్థానిక దన లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన మునుగోడు కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మునుగోడు మండలం లోని అన్ని గ్రామాల కు చెందిన 2000 మంది బిజెపి పార్టీ లో చేరారు.అనంతరం కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హెూమ్ మంత్రి అమిత షా ను కలిసి వచ్చిన తర్వాత కెసిఆర్ కు నిద్రపట్టడం లేదన్నారు.కెసిఆర్ ను గద్దెదించడ మే ప్రధాన లక్ష్యం అన్నారు. అభిమానంతో నన్ను గెలిపించిన ప్రజలకు న్యాయం చేయలేక రాజీనామా చేశానన్నారు.మునుగోడు ప్రాంతం అభివృద్ధి కోసం ఒక్క రోజు కూడా సీఎం కెసిఆర్ అపాయింట్మెంట్ ఇవ్వనీ నీచమైన సీఎం కెసిఆర్ అని ధ్వజమెత్తారు. .రాబోయే రోజుల్లో కేంద్రంలో ఉన్న మోడీ అమిత షా గారి సారధ్యంలో తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. నా రాజీనామా తోనే మునుగోడు నియోజక వర్గం అభివృద్ధి చెందుతున్నది అని నమ్మి తెలంగాణ ప్రజల కోసం రాజీనామా చేశానన్నారు.ఒక సర్పంచ్ పంచవలసిన కల్యాణలక్ష్మి చెక్కులు జిల్లా మంత్రి పంచడం హాస్యాస్పదం అన్నారు.ఈరోజు ప్రపంచం అంత మునుగోడు వైపు చూస్తుంది అని కెసిఆర్ కుటుంబ పాలన అంతం చేయడం కోసం మునుగోడు ప్రజలు కంకణల బద్ధులై ఉండలన్నారు. కాంట్రాక్టుల కోసం పదవుల కోసం నేను అమ్ముడు పోలేదానారు. తప్పు చేసిన వ్యక్తి కి మళ్ళీ ఓట్లు వేసే అవసరం మునుగోడు ప్రజలకు లేదరన్నారు.సీఎం కెసిఆర్ కు దమ్ము ధైర్యం ఉంటే మునుగోడు లో వచ్చి కూర్చోనీ గెలవాలన్నరు.ఒడిపోత న న్న బయం తోనే సీఎం ప్రజా దీవెన సభ పెట్టుకురాన్నారు. ప్రజాస్వామ్య లో సీఎం కెసిఆర్ రాచరికం పాలన కొనసాగిస్తున్నాడు అన్నారు.నన్ను గెలిపించిన మునుగోడు ప్రజలను అవమాన పరిచిన సీఎం కెసిఆర్ కు కనువిప్పు కలగాలంటే చరిత్రలో నిలిచిపోయే తీర్పు మునుగోడు ప్రజలు ఇవ్వాలి అని పిలుపునిచ్చారు.తెలంగాణ కొట్లాడి తెచ్చుకున్నది బడుగు బలహీనర్గాల కోసం కానీ ఒక నియంత లాగా పరిపాలన చేస్తున్న కెసిఆర్ కోసం కాదు అన్నారు. సీఎం కెసిఆర్ కు ఎదురించి కొట్లాడి దమ్ము ధైర్యం మంత్రులకు ఎమ్మెల్యే లకు లేదన్నారు.జిల్లా మంత్రి ఓడిపోయిన ఎమ్మెల్యేను వెంట బెట్టుకొని చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంచడం సిగ్గు చేటన్నారు.నా రాజీనామాతోనే సీఎం కెసిఆర్ ఫార్మ్ హౌస్ నుండి మునుగోడు వరకు వచ్చాడు అన్నారు. మీరు ఇచ్చే తీర్పు రాజగోపాల్ రెడ్డి కి కాదు తెలంగాణ ప్రజల కోసం మునుగోడు ప్రజల కోసం అన్నారు. ఎవరూ యెన్ని చెప్పిన మీరు నమ్మవద్దవు అన్నారు.మునుగోడు ప్రజల కోసం నా ప్రాణం ఉన్నంత వరకు అండగా ఉంటనాని తెలిపారు.నేను మీ తల దించుకునే పని చేయనని ను ఈ సందర్భంగా తెలిపారు.కెసిఆర్ పతనం మునుగోడు నుండే ప్రారంభం అని తెలిపారు.ఏనిమిదిన్నర సంవత్స రాలు టిఆర్ఎస్ కార్యకర్తలకు న్యాయ0 చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఏడ్డెవ చేశారు. కెసిఆర్ కుటుంబం పాలనను అంతం మొందించి ప్రజాస్వామ్య ను కాపాడుకోవాలి అని అన్నారు. ఇది కౌరవులకు పాందలవులకు జరిగే యుద్ధం అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.సీఎం కెసిఆర్ కు కనువిప్పు కలగాలంటే ఆయుధం మీ చేతుల్లోనే ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ,డీసీసీబీ డైరక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,నల్గొండ మున్సిపల్ ఫ్లోర్ లీడ ర్ బండారు ప్రసాద్, ముంగి దనంజయ్య ,దర్శనం వేణు కుమార్,గజ్జెల బాలరాజు ,జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్,భవా ప్రసాద్,ఉదయ్ కృష్ణా ,మదగొని నరేందర్ గౌడ్,నడింపల్లి యాదగిరి,కోట్ల నర్సి రెడ్డి,పాలకురీ యదయ్య పాల్వాయి జితేందర్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ సమావేశాలకు ఉప సర్పంచులను ఆహ్వానించాలి

**నందగిరి మల్లేష్ గౌడ్**

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండల ఉప సర్పంచుల సంగం సమావేశం సంఘం అధక్షులు నందగిరి మల్లేష్ గౌడ్ అధ్యక్షతన చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శుభం గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నందగిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. మండల పరిషత్ సమావేశంలో ఉపసర్పంచులను ఆహ్వానించకపోవడంతో. ప్రభుత్వ పరంగా గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులు ఉప సర్పంచ్ లకు తెలియక పోవడంతో. గ్రామ సర్పంచులు ఉప సర్పంచుల,తో వార్డు సభ్యుల,తో చర్చించకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఉప సర్పంచు లను కేవలం చెక్కులపై సంతకం చేయడానికే పరిమితం చేస్తున్నారని కావున మండల పరిషత్ సమావేశాలకు ఆహ్వానించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు ఉపసర్పంచులను చులకన భావనగా చూస్తున్నారని తద్వారా గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండలేకపోతున్నామని వాపోయారు. సర్పంచులతో సమానంగా ఉపసర్పంచులకు గౌరవ వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు ముసుకు అంజిరెడ్డి, గంగాపురం గంగాధర్, బాలమని, జంగిలి మహేష్, కొంతం రామకృష్ణారెడ్డి, లచ్చు నాయక్, జక్కిడి జయమ్మ, మల్కాజిగిరి కృష్ణ, హారిక, యమునా, రవీందర్ రెడ్డి, రాఘవేంద్ర, పద్మ, చంద్రకళ, లింగస్వామి, బుచ్చిరెడ్డి, మమత పాల్గొన్నారు.

## బిసి రాజ్యాధికార సాధన చైతన్యం కోసం రాజకీయ చైతన్యంతో ధైర్యంగా ముందడుగు వేయాలి

**ఉప్పల వెంకటేష్ బీసీ రాజ్యాధికార సాధన సమితి**



యాదాద్రి వార్త మిర్రర్. బీసీ ల ఆలోచన విధానంలో మార్పు రావాలి. బానిస ఆలోచన జీవన విధానానికి 'బిసి'లు స్వస్తి పలికి మనల్ని మనమే పాలించుకోవాలి అనే ధృడ సంకల్పంతో.. రాజకీయ చైతన్యంతో.. ధైర్యంగా ముందడుగు వేయాలి. మరొకరిని వేయించాలి. రాజకీయాలలో ఆర్థిక బలం ఒక్కటే ప్రధానం కాదు. మనం కూడా సమర్థ నాయకత్వం అందించగలం అనే ఆత్మ విశ్వాసంతో ముందుకు కదులాలి. రాజకీయాలలో నిలబడడం.. గెలవడమే నాయకుని అంతిమ విజయం కాదు.. ఓటమి చెందినా ప్రజలలో ఉండి ప్రజా శ్రేయస్సు కొరకు సుస్థిర పోరాటం చేయడం కూడా 'నాయకుడి'గా గుర్తింపునిస్తుంది. ఆ సుస్థిర పోరాట గుర్తింపే.. పరిపుష్టమైన ఆర్థిక బలం లేకున్నా ఏదో ఒక రోజు మనల్ని విజయతీరాలకు చేరుస్తుంది. ఆ సుస్థిర పోరాటమే నాయకుడిగా నిలబెడుతుంది. డబ్బుతో వచ్చే 'నాయకుడి' గుర్తింపు తాత్కాలికం..! కానీజి సిద్ధాంతంతో, సుస్థిర పోరాటంతో వచ్చే నాయకుడి గుర్తింపుకు విలువ ఎక్కువ.. సుదీర్ఘ రాజకీయ జీవితం ఎక్కువ. ఇప్పుడు చెప్పండి మనకు కావాల్సింది డబ్బా...? సుస్థిరంగా పోరాడే ఆత్మవిశ్వాసమా ? బానిస ఆలోచన వద్దు.. 'బిసి' లను కులాలుగా విడదీస్తూ తమ పబ్బం గడుపుకుంటున్న కనీస జనాభ లేని కులాల నాయకత్వాన్ని సవాలు చేద్దాం..! మనల్ని మనమే పాలించుకుందాం..! 'బిసి' రాజకీయ చైతన్యంతో ఐక్యత సాధిద్దాం..! గెలుపు ఒక్కటే ముఖ్యం కాదు.. మన 'బిసి' రాజకీయ చైతన్యం కోసం ఒక అడుగు ముందుకు వేసి నిలబడడం లేదా 'బిసి' నాయకుడికి మద్దతు ఇవ్వడం కూడా మనకు అది గెలుపే..! మీ. ఉప్పల వెంకటేష్. బిసి రాజ్యాధికార సాధన సమితి



## డీజే పెడితే 100 శాతం కేసు నమోదు



హుజూర్నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు వినాయక మండపం నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఎంపీపీ గూడెం శ్రీనివాస్ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు సర్పంచులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి కోదాడ డి.ఎస్.పి వెంకటేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వినాయక మండపం దారులు తప్పనిసరిగా విగ్రహ ప్రతిష్ట చేయు భూమి ప్రైవేటు వ్యక్తులది అయినట్లయితే వారి ద్వారా పర్మిషన్ ప్రభుత్వ భూమి అయినట్లయితే రెవెన్యూ, మున్సిపాలిటీ పంచాయతీల దయినట్లయితే వారి ద్వారా పర్మిషన్ పొందాలని తదుపరి విద్యుత్ అధికారులకు నిర్వాహకులు డిడి చెల్లించినచో స్వయంగా వారు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుందని మైక్ పెర్మిషన్ మరియు ఫైర్ సేఫ్టీ పర్మిషన్లు పొంది విగ్రహాల వద్ద అతి తక్కువ ఖర్చులో 2500 నుండి 3000 లోపు పెన్ క్యాం లాంటి వీడియో కెమెరా పరికరాలు అందుబాటులో ఉన్నాయని తప్పనిసరిగా వినాయకుని మండపం వద్ద ఏర్పాటు చేయాలని సాంప్రదాయబద్ధంగా ఎవ్వరికి ఇబ్బందులు కలిగించకుండా భక్తి శ్రద్ధతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అనంతరం సిఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ వినాయకుని మండపాల వద్ద తప్పనిసరిగా ఇరువురు వ్యక్తులు ఉదయం రాత్రి ఉండాలని దేవాలయాలు మసీదులు చర్చిలు పాఠశాలలు దూరంగా ఏర్పాటు చేసి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దనిడీ జే పెడితే 100 శాతం కేసు నమోదు తథ్యమన్నారు. కోదాడ రూలర్ సీఐపి నాగ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను అనుసరిస్తూ పండుగల నిర్వహించుకోవాలని యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వినాయక చవితి ని జరుపుకోవాలన్నారు. అనంతరం ఎస్సై వెంకట్ రెడ్డి వినాయక మండప నిర్వాహకులకు పలు జాగ్రత్తలు మరియు నిర్వహణ పై అవగాహన కల్పించారు.



## సిపిఐ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి

**పల్లె శేఖర్ రెడ్డి**

చౌటుప్పల్ వార్త మిర్రర్: సెప్టెంబర్ 4 నుండి 7వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ చౌటుప్పల మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు .శనివారం చౌటుప్పల మండల కేంద్రంలోని సిపిఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. సెప్టెంబర్ 4న శంషాబాద్ లోని జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు చౌటుప్పల్ నుండి అధిక సంఖ్యలో సిపిఐ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ బహిరంగ సభలో జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొని తమ సందేశాన్ని ఇవ్వనున్నారని తెలిపారు. సెప్టెంబర్ 5 ,6,7 తేదీలలో మహాసభల ప్రతినిధుల సభ నిర్వహిస్తారని ఈ ప్రతినిధుల సభలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా, జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్, ఎంపీ కామ్రేడ్ వినయ్ విశ్వం, సిపిఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి కే నారాయణ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ,రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, టంగుటూరి రాములు, ఎస్ ఏ రెహమాన్, బద్దుల సుధాకర్ , నరసింహ , అంజయ్య, యాదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్ పాదయాత్రను అడ్డుకునేందుకు కేసీఆర్ సర్కార్ కుట్రలు

**అయినా విజయవంతంగా ముగిసిన మూడో విడత పాదయాత్ర**

**బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా**



యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహస్వామి పాదాల చెంత నుండి ప్రారంభమైన 3వ విడత పాదయాత్ర భద్రకాళి అమ్మవారి పాదాల చెంత వరకు ముగిసిందని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా స్వచ్ఛభారత్ విభాగం కన్వీనర్ అమీనా అన్నారు. ఆగస్టు 2న ప్రారంభమైన 3వ విడత పాదయాత్రలో మొత్తం 21 రోజులు బండి సంజయ్ కుమార్ పాదయాత్రలో నడిచారు. పాదయాత్రను అడ్డుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు.. టీఆర్ఎస్ మూకలతో దాడులకు తెగబడింది. కేసులు పెట్టించింది. పాదయాత్రకు అనుమతి లేదంటూ అడ్డుకుంది. గ్రుహ నిర్బంధం చేసింది. పాదయాత్రకు జనం వెళ్లకుండా బెదిరింపులకు గురిచేసింది. పాదయాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలపై నిర్బంధాలు విధించింది. అయినప్పటికీ బండి సంజయ్ అదరలేదు.. బెదరలేదు. అన్నింటినీ అధిగమించారు. కేసులకు వెరవలేదు. దాడులకు భయపడలేదు. ధీటుగా ఎదురించారు. కేసీఆర్ కుట్రలను చేధించారు. పోలీసులు పాదయాత్రను అడ్డుకుని గ్రుహ నిర్బంధం చేస్తే న్యాయ పోరాటం చేశారు. కోర్టు తలుపులు తట్టి పాదయాత్రకు అనుమతి సాధించారు. తద్వారా న్యాయాన్ని గెలిపించి బీజేపీ ప్రజా పక్షమేనని నిరూపించారనీ అమీనా పేర్కొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తాళ్లసింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుర్వి నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొనకొండ కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొంగు ప్రవీణ్ కుమార్ గౌడ్, కొండాపురం గణేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుక్క లింగస్వామి, ప్రచార కార్యదర్శిగా మట్టపల్లి శ్రీశైలం,కోశాధికారిగా దొనకొండ పరమేష్,సహాయ కార్యదర్శిగా దొనకొండ పాండు,సుక్క నరసింహ, కార్యవర్గ సభ్యులుగా సుక్క విజయ్, బొంగు కిష్టయ్య, సరుపల్లి కుమార్,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సుర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్ల పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, దొనకొండ నరసింహ, కొసనం రాకేష్ రెడ్డి, ఊదరి నరసింహ, జంపాల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## సర్కార్ అడ్డంకులెన్ని సృష్టించిన సంజయ్ యాత్ర సక్సెస్

**3వ విడతలో 11 నియోజకవర్గాలు, 5 జిల్లాల పర్యటన**

**300.4 కి.మీల పాదయాత్ర పూర్తి చేసిన బండి**

**3 విడతల్లో 1121 కి.మీలు, 18 జిల్లాలు, 41 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర పూర్తి**

**బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి**

రంగారెడ్డి, వార్త మిర్రర్ టిఆర్ఎస్ సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా... దాడులు చేసినా... గృహ నిర్బంధం చేసినా... కేసులు పెట్టినా అదరలేదు.. బెదరలేదు.. ఇచ్చిన మాట కోసం ఎంత కష్టమైనా భరించాడు. మొక్కవోని దీక్షతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రజాసంఘాలయాత్ర పూర్తి చేశారని రాష్ట్ర బిజెపి నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. 3వ విడత ప్రజా సంగ్రామ యాత్ర అనుకున్న గమ్యాన్ని చేరుకొని విజయవంతమైందన్నారు. యాదగిరి గుట్ట లక్ష్మీ నర్సింహస్వామి పాదాల చెంత నుండి ప్రారంభమైన 3వ విడత పాదయాత్ర భద్రకాళి అమ్మవారి పాదాల చెంత ముగిసిందన్నారు. ఆగస్టు 2న ప్రారంభమైన 3వ విడత పాదయాత్రలో మొత్తం 21 రోజుల పాదయాత్రను అడుగడుగునా అడ్డుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని కొలన్ శంకర్ రెడ్డి విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీ నాయకత్వం అల్లరి మూకలతో దాడులకు తెగబడింది. కేసులు పెట్టించింది. పాదయాత్రకు అనుమతి లేదంటూ అడ్డుకుంది. గ్రుహ నిర్బంధం చేసింది. పాదయాత్రకు జనం వెళ్లకుండా బెదిరింపులకు గురిచేసింది. పాదయాత్రలో పాల్గొంటున్న కార్యకర్తలపై నిర్బంధాలు విధించిందని, అయినా బండి సంజయ్ కుమార్, బిజెపి కార్యకర్తలు ఎక్కడా కూడా భయపడింది లేదని తెలియజేశారు. అయినప్పటికీ బండి సంజయ్ , కేసీఆర్ కుట్రలను చేధించి, పోలీసులు పాదయాత్రను అడ్డుకుని గ్రుహ నిర్బంధం చేసినా న్యాయ పోరాటం ద్వారా పాద´యాత్రను దిగ్విజయంగా పూర్తి చేశారని శంకర్ రెడ్డి అన్నారు.

## మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తెలంగాణ గౌరవం తెలంగాణ హిస్టరీ. బిజెపి నాయకులు చరిత్ర తెలుసుకోవాలి. మహమ్మద్ ఫరాన్ టిఆర్ఎస్ నాయకులు.



యాదాద్రి వార్త మిర్రర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ని మరో ఉస్మాన్ అలీ ఖాన్ అని బిజెపి నాయకులు నిందిస్తున్నారు అసలు ఉస్మాన్ అలీ ఖాన్ చరిత్ర తెలుసా మీకు బిజెపి నాయకులు ముందు ఉస్మాన్ అలీ ఖాన్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి. ఉస్మాన్ అలీ ఖాన్ తెలంగాణ గౌరవం తెలంగాణ హిస్టరీ హిస్టరీ తెలుసు కోకుండా మాట్లాడుతారా. ఇండో చైనా యుద్ధ సమయంలో భారతీయ సైన్యానికి విరాళ అందించారు. ! హిందువులు ముస్లింలను తన రెండు కండ్లుగా భావించారు అతను అనేక దేవాలయాల పురోగతి కోసం అనేక సార్లు బంగారం డబ్బుని విరాళంగా ఇచ్చారు. ! 1965 లో అతను ఐదు వేల కిలోల బంగారాన్ని యుద్ధ నిధికి అందించాడు భారత్ చైనా యుద్ధం 1962 సమయంలో ఉస్మాన్ అలీ ఖాన్ చరిత్ర తెలుసుకోకుండా చెడ్డ వ్యక్తిగా చిత్రీకరిస్తున్నారు ఇది సమంజసం కాదని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ ఫరాన్ టిఆర్ఎస్ నాయకులు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038